
సాక్షి తిరుపతి

గురువారం । 24 । ఆగస్టు । 2023



గోవును జాతీయప్రాణిగా గుర్తించాలి

నకల దేవతల స్వరూపిణిగా పూజించే గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని సినీ నటుడు సుమన్ విజ్ఞప్తి చేశారు. - IIలో



మేఘం మెరిసె..తిరునగరి మురిసె

తిరుపతిలో మోస్తరు వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు వర్షం పడడంతో ఉక్కపోత నుంచి ఉపశమనం పొందారు. - IIలో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	34	23
చిత్తూరు	37	25
తిరుమల	33	22
గూడూరు	38	28
నగరి	38	27

న్యూస్‌రీల్

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.38 కోట్లు



హుండీ ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయ హుండీ ఆదాయం రూ.1,38,10,380 వచ్చినట్లు ఈఓ సాగర్ బాబు తెలిపారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తి సన్నిధి వద్ద బుధవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ఆలయ ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా బంగారం 65 గ్రాములు, వెండి 418.700 కిలోలు, విదేశీ కరెన్సీ 96 వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఈ ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు.

మహిళావర్సిటీ ప్రొఫెసర్లకు బెస్ట్ టీచర్ అవార్డులు



అవార్డులను అందజేస్తున్న వీసీ, రిజిస్ట్రార్

తిరుపతి సిటీ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగంలో ఆచార్యులుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ వైఎస్ శారద, ప్రొఫెసర్ వి నిర్మలకు ఆవిష్కార ఫౌండేషన్ సంస్థ బెస్ట్ అకాడమీ అవార్డు, బెస్ట్ టీచర్ అవార్డులతో సత్కరించింది. ఈ అవార్డులను వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజనీ బుధవారం బహూకరించారు. ఆంగ్ల భాష, సాహిత్యం, పరిశోధనలో వారు చేసిన కృషికి గాను ఈ అవార్డును ప్రదానం చేశారు.

శ్రీవారి దర్శనానికి 12 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 72,695 మంది స్వామివారిని దర్శించుకోగా.. 27,060 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 4.44 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టికెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతుండగా.. దర్శన టికెట్లు లేని భక్తులకు 12 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

చంద్రయాన్ విజయవంతానికి హోమ పూజలు



హోమ పూజల్లో పాల్గొన్న అంజూరు శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: చంద్రయాన్–3 విజయవంతంగా ల్యాండింగ్ కావాలని శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం హోమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీహరికోట షార్ నుంచి మన శాస్త్రవేత్తలు ప్రతిష్టాత్మకంగా ప్రయోగించిన చంద్రయాన్–3 విజయవంతంగా చంద్రునిపై ఉపగ్రహ కక్ష్యలోకి ప్రవేశపెట్టారన్నారు. అలాగే ల్యాండింగ్ కావాలని శ్రీకాళహస్తీశ్వర్వాలయంలో చండీహోమం చేసినట్లు తెలిపారు. అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.



చంద్రుడిపై దిగుతున్న ల్యాండర్



మహిళా యూనివర్సిటీలో విజయకేతనం చూపుతున్న విద్యార్థినులు

విజయహో.. విక్రమ్

చందమామ అందిన వేళ.. జాబిల్లి దక్షిణ ధ్రువాన్ని విక్రమ ల్యాండర్ ముద్దాడిన వేళ.. అంతరిక్షంలో ఇస్రో విజయపతాకా హేల.. భారత కీర్తి ప్రతిష్టలు నింగిలోన విహరించిన వేళ.. నేలపై ఆనందాల కేళి.. అంబరాన్ని అంటింది. శ్రీహరికోటలోని షార్ నుంచి జూలై 14వ తేదీన ప్రయోగించిన చంద్రయాన్ 3 విక్రమ్ ల్యాండర్ బుధవారం చంద్రుడిపై దిగడంతో భారత అంతరిక్ష యానంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. దీంతో ఊరూవాడా అంతటా సంబరాలు జరుపుకున్నారు. విజయహో విక్రమ్ అంటూ నినాదాలు చేశారు.

- సలాం ఇస్రో అంటూ విద్యార్థులనినాదాలు
- స్పేస్, చంద్రయాన్‌పై విద్యార్థులకు క్విజ్ పోటీలు
- శాస్త్రవేత్తలకు పలువురి ప్రశంసలు

తిరుపతి సిటీ: దేశం గర్వించదగ్గ చంద్రయాన్–3 చంద్రుడిపై అడుగుపెట్టింది. ఈ అపూర్వ ఘట్టాన్ని లైవ్‌లో తిలకించేందుకు మహిళావర్సిటీ ఇందిరా ప్రియదర్శినీ ఆడిటోరియం ముస్తాబైంది. జూలై 14న నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్–3 41రోజుల సుదీర్ఘ ప్రయాణం అనంతరం బుధవారం సాయంత్రం 6.04 నిమిషాలకు చంద్రుడి దక్షిణ ధ్రువంపై కాలు మోపింది. ప్రజ్ఞాన్ రోవర్ దిగిన ప్రాంతంలో నీరు, మంచు జాడలతో పాటు చంద్రునికి సంబంధించి రసాయనిక విశ్లేషణలు చేయనున్నట్లు అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. జాతీయ పతాకాన్ని చేతబూని జయహో చంద్రయాన్ అంటూ విశ్వవిద్యాలయాలు దద్దరిల్లిలేలా నినాదాలు చేశారు. ఎస్వీ యూనివర్సిటీ, కేంద్రీయ సంస్కృత విద్యాలయం, వెటర్నరీ వర్సిటీ, అగ్రికల్చరల్ కళాశాలలో విద్యార్థులు, అధికారులు అమర్చిన ఎల్ఈడీ స్క్రీన్లలో ఈ ఘట్టాన్ని తిలకించి ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. అధ్యాపకులు, విద్యార్థులు, ఉద్యోగులు ఇస్రో శాస్త్రవేత్తలకు సలామ్ అంటూ అభినందనలు తెలిపారు.



సైన్స్ సెంటర్‌లో జెండా ఊపుతూ ఆనందం వ్యక్తం చేస్తున్న సెట్విన్ సీఈఓ మురళీకృష్ణారెడ్డి, సైన్స్ సెంటర్ అధికారులు

సైన్స్‌సెంటర్‌లో చంద్రయాన్ విజయోత్సవాలు

స్థానిక రీజినల్ సైన్స్ సెంటర్‌లో చంద్రయాన్–3 విజయోత్సవాలు అంబరాన్నంటాయి. సైన్స్ సెంటర్ అధికారులు బుధవారం పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌పై చంద్రయాన్–3 ల్యాండింగ్ ప్రక్రియను నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. ఉదయం నుంచి సైన్స్ సెంటర్ ప్రాంగణంలో నగరవాసుల హల్‌చల్ చేయడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. స్పేస్, బేసిక్ సైన్స్, చంద్రయాన్–3పై అధికారులు విద్యార్థులకు, నగరవాసులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం రోవర్ ల్యాండింగ్ సన్నివేశాలను తిలకిస్తూ జయహో చంద్రయాన్ అని నినాదాలు చేశారు. సైన్స్ సెంటర్ అధికారులు చంద్రయాన్–3 సక్సెస్ స్టోరీని, శాస్త్రవేత్తల శ్రమను వివరించారు.

చంద్రయాన్–3 విజయంపై భాకరాపేటలో సంబరాలు



జెండా పట్టుకుని నినదిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట : చంద్రునిపై అడుగు పెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించిందని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. భాకరాపేటలో బుధవారం రాత్రి తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా దిగడానికి ఇస్రో శాస్త్రవేత్తలు చేసిన కృషిని ఎనలేనిదన్నారు. అనంతరం భాకరాపేటలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ ప్రజలతో సంతోషాన్ని పంచుకున్నారు. సర్పంచ్ భూపాల్, పార్టీ డివిజన్ అధ్యక్షుడు గురుశంకర్, మహేంద్రరెడ్డి పాల్గొన్నారు.



సైన్స్ సెంటర్‌లో ఆనందోత్సాహాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు



ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతున్న మహిళావర్సిటీ వీసీ భారతి, రిజిస్ట్రార్ రజిని అధ్యాపకులు



మహిళావర్సిటీలో విద్యార్థుల కేరింతలు

దేశానికే తలమానికం



చంద్రయాన్–3 విజయవంతం భారతదేశం గర్వించదగ్గ విషయం. శ్రీహరికోట నుంచి శాస్త్రవేత్తలు ప్రయోగించిన విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై దిగడంతో భారత దేశ సామర్థ్యాన్ని శాస్త్రవేత్తలు ప్రపంచానికి తెలియజేశారు. ఇంతటి ఘన విజయం రాష్ట్రంలోని శ్రీహరికోట నుంచి సాధించడం దేశానికే తలమానికం. శాస్త్రవేత్తలకు అభినందనలు. – డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గర్వకారణం



చంద్రయాన్ విజయవంతం కావడం దేశానికే ఎంతో గర్వకారణం. ఈ విజయంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన దేశంగా భారత్ చరిత్ర సృష్టించింది. అంతరిక్ష శోధనలో దేశ సామర్థ్యాన్ని భారత్ విశ్వవ్యాప్తంగా చాటింది. శ్రీవేంకటేశ్వరస్వామి కృపాకటాక్షాలతో మరిన్ని ప్రయోగాలు చేయాలని ఆకాంక్షిస్తున్నాం. ఇంతటి ఘన విజయం సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు. – భూమన కరుణాకరరెడ్డి, టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే, తిరుపతి

చరిత్ర సృష్టించిన భారత్



చంద్రయాన్ –3 విజయవంతంతో భారత్ చరిత్ర సృష్టించింది. ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. చంద్రుడిపై విక్రమ్ ల్యాండర్ కావడంతో భారత్ పేరు చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. ఈ విజయం ఇస్రో శాస్త్రవేత్తల నిర్విరామ కృషికి నిదర్శనం. దేశమే గర్వించేలా చంద్రయాన్–3 విజయవంతం కావడానికి అహర్నిశలు కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి ఎంపీ శుభాకాంక్షలు. – మద్దిల గురుమూర్తి, ఎంపీ, తిరుపతి

మరిన్ని విజయాలు సొంతం కావాలి



ఇస్రో మరన్ని విజయాలు సాధించాలి. చంద్రయాన్–3 విజయవంతంపై ఆయన స్పందిస్తూ చంద్రయాన్–2 వైఫ్యలం నుంచి పొందిన అనుభవనాలతో నేడు చంద్రయాన్–3ని ఇస్రో శాస్త్రవేత్తలు విజయవంతం చేశారు. వారి కృషి, పట్టుదల ఎనలేనివి. ఈ విజయం భారతీయులుగా మనకు గర్వకారణం. ఈ ప్రయోగం రాష్ట్రం నుంచి జరగడంతో తెలుగువారిగా మనం గర్వపడాలి. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలి. – బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఎమ్మెల్యే, శ్రీకాళహస్తి

ఈ ప్రాంత ప్రజల అదృష్టం



సూళ్లూరుపేట నియోజవర్గంలోని షార్ నుంచి ప్రయోగించిన చంద్రయాన్–3 విక్రమ్ ల్యాండర్ చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం. ఈ విజయంతో చంద్రుడి దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టిన మొట్టమొదటి దేశంగా భారత దేశం చరిత్రకు ఎక్కుతుంది. భవిష్యత్తులో ఇస్రో శాస్త్రవేత్తలు మరిన్ని విజయాలు సాధించాలి. – కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్యే, సూళ్లూరుపేట

విశ్వ గురువుగా భారత్



చంద్రయాన్–3 సేఫ్ ల్యాండింగ్ ఊహించిందే. అత్యంత సమర్థులైన శాస్త్రవేత్తలు ఇస్రోలో పనిచేస్తున్నారు. దేశ సామర్థ్యాన్ని ఇస్రో మరోసారి ప్రపంచానికి తెలియజెప్పింది. ఐఐటీ విద్యార్థులు ఎంతో ఉత్కంఠంగా విక్రమ్ రోవర్ ల్యాండింగ్ ప్రక్రియను పరిశీలించారు. భవిష్యత్‌లో స్పేస్, సైన్స్ టెక్నాలజీలో భారత్ విశ్వగురువుగా చలామణి అవుతుంది. ఇంతటి విజయం యువతకు స్ఫూర్తినిస్తుందని ఆశిస్తున్నా. – ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ, డైరెక్టర్, ఐఐటీ, తిరుపతి

భారత్ సత్తాను చాటారు



చంద్రయాన్–3 విజయవంతం పూర్తిగా మన శాస్త్రవేత్తల కృషికి తగిన ఫలితం. అంతరిక్ష రంగంలో భారతదేశ సత్తా ఏమిటో ప్రపంచానికి తెలిపారు. ఎన్నో అభివృద్ధి చెందిన దేశాలు సాధించలేని ఘనతను భారత్ సాధించడం గర్వంగా ఉంది. – ప్రొఫెసర్ బి దేవప్రసాద్ రాజు, ఎస్వీయూనివర్సిటీ


నేత్రపర్వం.. గంగమ్మ దర్శనం

- పోటెత్తిన భక్తకోటి
- సాయంత్రం నుంచి రాత్రి వరకు కుంభం సమర్పణ
- ముగిసిన గంగమ్మ జాతర

రేణిగుంట: పట్టణంలో గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శనం భక్తులకు నేత్రానందం కలిగించింది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తి పారవశ్యంతో ఉప్పొంగారు. తమను ఎల్లవేళలా కాపాడాలని వేడుకున్నారు. బుధవారం తెల్లవారుజామున సంప్రదాయం ప్రకారం రజకుని ఇంట పసుపుముద్దతో ప్రత్యేకంగా తయారు చేసిన గంగమ్మ ప్రతిమను ఊరేగింపుగా తీసుకువచ్చి, నడివీధి గంగమ్మ ప్రాంగణంలో వేసిన వేపాకు పందిలో ప్రతిష్టించారు. అమ్మవారి భక్తుల దర్శనార్థం భక్తుల కోసం క్యూలు ఏర్పాటు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఉదయం నుంచి భక్తులు పోటెత్తడంతో రేణిగుంట డీఎస్పీ భవ్య కిషోర్, సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, క్యూలైన్లలో తోపులాటలు లేకుండా భక్తులు అమ్మవారిని దర్శించుకునేలా నియంత్రించారు.

భారీగా కుంభం

సాయంత్రం అమ్మవారికి కుంభం(భోజనంతో కూడిన నైవేద్యం)పెట్టి మొక్కులు తీర్చుకునేందుకు మహిళలు, యువతులు, చిన్నారులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. ఒళ్లంతా వేపాకు చుట్టుకుని బైరాగి వేషాలతో దిష్టి కుండలను నెత్తిన పెట్టుకుని మహిళలు, చిన్నారులు సమూహాలుగా నడివీధి గంగమ్మ వద్దకు చేరుకున్నారు. దీంతో నడివీధి గంగమ్మ ప్రాంగణమే కాకుండా ప్రధాన వీధులన్నీ భక్తకోటితో కిక్కిరిశాయి. గంగమ్మ ముంగిట కుంభం వేశారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జునరెడ్డి అక్కడకు చేరుకుని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల వద్ద వలంటీర్లను ఏర్పాటు చేశారు. నడివీధి గంగమ్మ ప్రాంగణం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోవడంతో ప్రత్యేక పోలీసు దళాలు చేరుకుని జనం మధ్యలో మఫ్టీలో తిరుగుతూ ఆకతాయిలను గుర్తించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించారు. బుధవారం అర్ధరాత్రి దాటాక అమ్మవారి పసుపు విగ్రహప్రతిమను పురవీధుల్లో డప్పు, వాయిద్యాలు, బాణ సంచా పేలుళ్ల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి, నిమజ్జనం చేయడంతో జాతర పర్వం ముగిసింది.



విశేషాలంకరణలో గంగమ్మ ప్రతిమ



రేణిగుంట ప్రధాన వీధుల్లో కిక్కిరిసిన భక్తజన సందోహం



నడివీధి గంగమ్మ ఊరేగింపు

కాణిపాకం బ్రహ్మోత్సవ ఏర్పాట్లు వేగవంతం



సమావేశంలో సూచనలిస్తున్న ఈఓ వెంకటేశు

కాణిపాకం(యాదమరి) :కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని, సెప్టెంబర్ 10వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను దేవస్థానం ఈఓ వెంకటేశు ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం దేవస్థానం సమావేశ మందిరంలో ఆయా విభాగాల ఏఈఓలు, ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 18న వినాయక చవితి నుంచి 21 రోజుల పాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లును ముమ్మరం చేయాలని, సెప్టెంబర్ 10వ తేదీ లోపు ప్రణాళికాబద్ధంగా పనులు పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతు క్యూలు, పెయింటింగ్, ఎలక్ట్రికల్, మెయింటెనెన్స్ వర్క్‌ల పనులు వేగవంతం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు, ఉభయదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఈ వెంకటనారాయణ, ఏఈఓలు కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Apollo PROTON Cancer Centres

క్యాన్సర్ చికిత్స మరియు న్యూరో శస్త్రచికిత్స కోసం నిపుణుల అభిప్రాయాన్ని పొందండి,
అపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్ క్లినిక్, తిరుపతిలో.



డాక్టర్ కిరణ్ కుమార్ డివిఎస్
కన్సల్టెంట్- మెడికల్ ఆంకాలజీ
అపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్, చెన్నై

సంప్రదించవలసిన వారు:
మానని పుండ్లు, రొమ్ములో కణితులు, బరువు తగ్గటం, ఆకలి తగ్గటం, థైరాయిడ్ క్యాన్సర్, గొంతు క్యాన్సర్, నోటి క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్ మరియు క్యాన్సర్ ట్రీట్మెంట్ సెకండ్ ఒపీనియన్ కొరకు.



డాక్టర్ క్రిష్ణకుమార్ జి
కన్సల్టెంట్ - న్యూరో సర్జరీ
అపోలో ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్, చెన్నై.

సంప్రదించవలసిన వారు:
మెదడు కణితులు (బ్రెయిన్ ట్యూమర్స్), వెన్నుపాము కణితులు తరచుగా తలనొప్పి రావటం, అన్ని రకముల వెన్ను మరియు మెదడు సమస్యలకు మరియు క్లిష్టమైన న్యూరో శస్త్రచికిత్సలు కొరకు

తేదీ: 26.08.2023, రోజు: శనివారం
ఉదయం 11:00 నుంచి

అపోలో క్లినిక్, , #19-9-29/2ఎ, తిరుచానూర్ రోడ్డు, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి
ఆర్ఎస్‌విపి: 80086 03777 / 94911 39025 / 98665 66757
ప్రోటాన్.అపోలోహాస్పిటల్స్.కామ్

అపోలో హాస్పిటల్స్, చెన్నై.
చెన్నై అపోలో హాస్పిటల్ నుండి అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు మన చిత్తూరు పట్టణమునకు రాక

Apollo HOSPITALS

డా॥ కె.లీలా ప్రవీణ్ కుమార్
MS (General Surgery), M. Ch (Plastic Surgery), PGDHHM
(ప్రముఖ సీనియర్ ప్లాస్టిక్ & కాస్మోటిక్ సర్జన్)



27 ఆగష్టు 2023 న, ఆదివారం
ఉ॥ 10 గం॥ల నుండి
మ॥ 01 గం॥ల వరకు

సూక్ష్మ శస్త్ర చికిత్స వివిధ శరీర భాగాలలో (Micro Surgery), మహిళలలో చిన్నగా, పెద్దగా ఉన్న రొమ్మును సరిచేయుట, డయాబెటిక్ ఫూట్ సర్జరీ, మగవారి రొమ్ములో అధికంగా వున్న కొవ్వును తొలగించుట (Gynaecomastia), శరీర భాగాలలో అధికముగా వున్న కొవ్వును తొలగించుట (Liposuction Tummy Tuck Procedure), తలపై వెంట్రుకలు అమర్చబడును, పైలోనిడల్ సైనస్ సర్జరీ, అవాంచిత రోమాలు తొలగించుట, టాటూను తొలగించుట, పుట్టుకతో వచ్చిన వైఫల్యం దిద్దుబాటు, చీలిన పెదవి, అంగిలి శస్త్ర చికిత్స, కాలిన శరీరానికి శస్త్ర చికిత్స (Burns) కొరకు రోగులు తమ పేర్ల దాఖ్యమెంట్లతోపాటుగా నమోదు చేసుకోవలసినదిగా విజ్ఞప్తి...

అపోలో క్లినిక్
నెం : 17-111, సుందరయ్య వీధి, చిత్తూరు - 517 001.
అపాయింట్‌మెంట్ కొరకు : 9177911066 9100681066

Apollo SPECIALITY HOSPITALS

అపోలో హాస్పిటల్స్, వనగరం, చెన్నై.

డా॥ రంజిత్ రెడ్డి
MS, ఆర్థో. ఫెలో ఇన్ ఆర్థోస్కోపీ,
కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ & ఆర్థోస్కోపిక్ సర్జన్,
దిగువ తెలిపిన తేదీన తిరుపతి లో కన్సల్టేషన్ కోసం అందుబాటులో ఉంటారు

తేది: 27 ఆగస్టు 2023 (ఆదివారం)
సమయం: ఉ. 10:00 గం॥ నుండి మ.1:00 గం॥ వరకు

మోకీలు & భుజం నొప్పి, సంక్లిష్టమైన గాయాలు, ఆస్టియోఆర్థరైటిస్, ఆర్థోప్లాస్టీ, మోకీలు మరియు భుజం ఆర్థోస్కోపీ సర్జరీలు, పీడియాట్రిక్ ఆర్థోపెడిక్స్, కీళ్ళు పట్టేయడం, పూర్తి మోకీలు, తుంటి, భుజం & మోచేతి రీప్లేస్‌మెంట్, పార్శ్వ గూని, స్పాండిలోలిస్థిసిస్, నడుము & మెడ నొప్పి, వెన్నెముక సంబంధిత సమస్యల కోసం సంప్రదించండి.

OPD క్లినిక్
10-13-514, తిలక్ రోడ్, రెడ్డి అండ్ రెడ్డీస్ కాలనీ, తిరుపతి, ఆం.ప్ర. - 517501

అపాయింట్‌మెంట్స్ కోసం: 90309 67624

యస్.వి.ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్, తిరుపతి

టెండర్ ప్రకటన

Minutes of the Warden/Principal యస్.వి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తిరుపతి, హాస్టల్ విద్యార్థుల కొరకు 2023-24, సంవత్సరానికి కావలసిన 1) కూరగాయలు మరియు అరటి పండ్లు 2) పాలు మరియు పెరుగు 3) చికెన్ మరియు కోడిగుడ్లు 4) కిరాణా సరుకులు, బియ్యము సరఫరా చేయు వారు తప్పనిసరిగా PAN, VAT, CGST, APGST, లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు కలిగి ఉండి విడివిడిగా సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. గత టెండరు ఫారం ఖరీదు కిరాణా సరుకులకు రూ.500 ఇతర టెండర్ ఫారం ఖరీదు రూ.200 డి.డి. రూపంలో చెల్లించి 24.08.2023 నుండి 28.08.2023 వరకు అన్ని పని దినములలో పొందవచ్చును. సీల్డ్ టెండర్లను 29.08.2023వ తేదిన మధ్యాహ్నం 12.00 గంటల లోపు కళాశాలలో ఉంచిన టెండరు బాక్సు నందు వేయువలయును. సీల్డు వేయబడిన టెండర్లను 30.08.2023వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు టెండరు దారుల సమక్షంలో తెరబడును. టెండరు దారులు తప్పనిసరిగా హాజరుకావలయును. ఏ విధమైన నోటీసు, ఏ కారణం లేకుండా ఏ ఒక్క టెండరు మరియు అన్ని టెండర్లు అంగీకరించుటకు, రద్దు చేయుటకు, టెండరు వాయిదా వేయుటకు అన్ని హక్కులు ప్రధానాచార్యులు వారు కలిగి ఉన్నారు. ఇంకనూ పూర్తి వివరాలకు కళాశాల ప్రధానాచార్యులు వారిని సంప్రదించగలరు.

ఉద్యోగ ప్రకటన

ఉత్తర్వు జిల్లా కలెక్టరు,చిత్తూరు, తేది: 18.08.2023

జిల్లాలో ఎన్.టి.ఇ.పి (సవరించిన జాతీయ క్షయ నివారణ కార్యక్రమము) నందు కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుటకు దిగువ ఉద్యోగాలకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తు కోరడమైనది.

క్రమ సంఖ్య	ఉద్యోగము పేరు	ఖాళీల సంఖ్య
1.	మెడికల్ ఆఫీసర్ (M.O)	01
2.	డిస్ట్రిక్ పి.యం.డి.టి. మరియు టి.బి.హెచ్.ఐ.వి కో-ఆర్డినేటర్ (సీనియర్ డాక్ట్ ప్లస్ మరియు టి.బి.హెచ్.ఐ.వి. సూపర్వైజర్) (DPS)	01
3.	డిస్ట్రిక్ ప్రోగ్రాము కో ఆర్డినేటర్ (DPC)	01
4.	పి.పి.ఎం. కో-ఆర్డినేటర్ (PPM CORDINATOR)	01
5.	సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ (ఎస్.టి.ఎస్) (STS)	01
6.	సీనియర్ టి.బి.ల్యాబొరేటరి సూపర్వైజర్ (ఎస్.టి.ఎల్.ఎస్) (STLS)	06
7.	అకౌంటెంట్ (ACCOUNTANT)	02
8.	ల్యాబ్ టెక్నీషియన్ (L.T)	03
9.	డి.ఆర్.టి.బి. కౌన్సిలర్ (DRTB COUNCILLOR)	01
	పూర్తి ఖాళీలు	17

ఇందుకు సంబంధించిన వివరాలకు (https://dtoapcht.wixsite.com/chittoor) (https://chittoor.ap.gov.in) వెబ్సైట్ నందు తేది.25.08.2023 నుండి సందర్శించగలరు.

సం/- జిల్లా క్షయ నివారణ అధికారి, చిత్తూరు.	సం/- జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ చిత్తూరు.	సం/- కలెక్టరు మరియు జిల్లా మెజిస్ట్రేట్, చిత్తూరు.

డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలు, తిరుపతి

టెండర్ నోటీసు

ఆర్.సి.నెం. B1/Tenders/TPT/2023 Dt.23.08.2023

తిరుపతి జిల్లాలోని 10 డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాలకు 2023-24 సం॥నకు కూరగాయలు, పండ్లు, పాలు, కోడిగ్రుడ్లు, మరియు చికెన్ సరఫరా చేయుటకు టెండరు దరఖాస్తులు కోరడమైనది. టెండరు షెడ్యూలు ధర రూ॥ 1000/- డిడి రూపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో చెల్లింపబడునట్లుగా జిల్లా సమన్వయాధికారి, ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, చిత్తూరు వారి పేరుతో తీసి టెండరు ఫారం పొందవలెను. టెండరు షెడ్యూల్స్ తేది 24.08.2023 నుండి 30.08.2023(అన్ని పని రోజులలో) సాయంత్రం 05.00 గం॥లలోపు DCO Office, Tirupati నందు పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు షెడ్యూల్స్, EMD (టెండరు ఫారంలో తెలిపిన విధంగా) మరియు సంబంధిత Documents తో జతపరచి ఉంచిన సీల్డు కవరును 31.08.2023 మధ్యాహ్నం 12.00 గంటల లోపల DCO Office లో ఉంచిన టెండరు బాక్స్లో వేయవలెను. టెండర్ బాక్స్ ను 31.08.2023 మధ్యాహ్నం 03.00 గంటలకు Joint Collector గారి కార్యాలయములో టెండర్లు తెరవబడును. ఇతర వివరములకు DCO Office, Tirupati వారిని సంప్రదించగలరు. ఏకారణము చేతనైనా, ఏ నోటీసు లేకుండా టెండర్లు రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు Joint Collector వారికి పూర్తి అధికారము కలదు.

O/o The District Coordinator, APSWREI Society, Tirupati

సంయుక్త కలెక్టరు, తిరుపతి

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరిక

- 40 ఏళ్ల తెలుగుదేశాన్ని వీడిన ముంగిలిపట్టు వాసులు
- కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి
- గ్రామంలో అపరిష్కృత సమస్యకు శాశ్వత పరిష్కారం


ముంగిలిపట్టు గ్రామంలో చెవిరెడ్డి హర్షిత్ సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన గ్రామస్తులు

చంద్రగిరి: తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చెప్పుకునే ముంగిలిపట్టు గ్రామానికి చెందిన మహిళా నేతలు ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. చంద్రగిరి మండలం ముంగిలిపట్టులో 40 ఏళ్లుగా తెలుగుదేశం జెండా మోసిన టీడీపీకి చెందిన 40 మంది స్థానిక సర్పంచ్ భారతి అధ్యక్షతన బుధవారం స్వచ్ఛందంగా వైఎస్సార్ సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించే సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు ఆ గ్రామస్తులు చెప్పారు. అంతేకాకుండా తమ గ్రామంలోని సుదీర్ఘ కాలంగా పరిష్కారం కాని ప్రభుత్వాస్పత్రి సమస్యకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శాశ్వత పరిష్కారం చూపడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రభుత్వాస్పత్రి స్థలం ఏ ఒక్కరికో పరిమితం కాకుండా పది మందికీ ఉపయోగపడేలా చేయా లని కోరిన వెంటనే తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అంగీకరించడంతో ఆనందం వ్యక్తం చేశారు.

రూ.43 లక్షలతో ఆస్పత్రి, మహిళా భవనం ఏర్పాటు

ముంగిలిపట్టు గ్రామంలో రూ.43 లక్షలతో ప్రభుత్వాస్పత్రి, మహిళా భవనం నిర్మించనున్నట్లు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గ్రామంలో ప్రకటించారు. తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సహకారంతో నిర్మాణ పనులను మూడు నెలల్లో పూర్తి చేసి, గ్రామానికి అప్పగించడం జరుగుతుందన్నారు.

ఎవరికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ముంగిలిపట్టు గ్రామంపై ఎనలేని గౌరవం ఉందని, తమతో కలసి ప్రయాణం చేయడానికి వచ్చిన గ్రామస్తులందరికీ అండగా ఉంటామని హర్షిత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

అడ్డుకున్నా సరే.. కంటికి రెప్పలా కాపాడారు..

'గత ఎన్నికల సమయంలో మా గ్రామంలోకి రావద్దని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఊరి పొలిమేర్లలో అడ్డుకున్నాం.. అధికారంలోకి వచ్చాక ఆయన అవన్నీ పక్కనపెట్టి మాపై ఏమాత్రం కోపం లేకుండా ప్రేమను పెంచుకున్నారు.. అడగకుండానే అన్నీ ఇచ్చారు. గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందించారు. పండుగలు, పర్వదినాలకే కాదు కరోనా వంటి విపత్కర పరిస్థితిలో కూడా కంటికి రెప్పలా కాపాడారు. ఇంతకంటే మంచి మనస్సు కలిగిన నాయకుడు మాకు దొరకడు. ఆయన నాయకత్వంలో మేమంతా చల్లగా ఉంటామని బలంగా నమ్ముతున్నాం. అందుకే తెలుగుదేశం నుంచి వైఎస్సార్ సీపీలోకి వచ్చాం' అని కొత్తగా పార్టీలో చేరిన పలువురు గ్రామస్తులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

వైఎస్ఆర్ సీపీలో చేరిన వారు వీరే..

ముంగిలిపట్టు గ్రామానికి చెందిన మణిమోహన్ నాయుడు, ఎం.రోహిణి, ఎస్.సరళ, ఎల్.శిరీషా, ఎస్.విజయమ్మ, కె.రాజబాబు, ఎస్.నాగులునాయుడు, ఎల్.పరంధామయ్య, టి.ధనమ్మ, టి.వినాయకమ్మ, సి.ధనమ్మ, ఎస్.నాగరత్నం నాయుడు, కె.సుబ్బరామనాయుడు, జి.రమ్య,ఎస్.సుశీలమ్మ, ఎల్.యుగం ధర్, కె.సరోజ, జె.పార్వతి, ఎం.చిన్నోడు, వై.సుజా త, ఎ.విజేత, వై.జ్యోతి, పి.భారతి, ఎస్.నాగభూషణం, పి.మమత, ఎస్.లక్ష్మమ్మ, టి.హేమ, ఓ.భాగ్యమ్మ, జె.అమ్ములుతో పాటు మరికొన్ని కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల పోస్టుల పునరుద్ధరణ


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో కోదండరామిరెడ్డి

తిరుపతి అర్బన్: కాంట్రాక్ట్ అధ్యాపకుల పోస్టులు పునరుద్దరణ చేస్తున్నట్లు డీఆర్వో కోదండరామిరెడ్డి తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం డీఆర్వో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్ల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎనిమిది డిగ్రీ కళాశాలల్లో అర్హత కలిగిన 26 మందిలో 23 మందికి జిల్లాలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేయడానికి ఆమోదం లభించిందని తెలిపారు. మరో ముగ్గురు జోన్ 3కి కేటాయిస్తున్నట్లు కమిటీ ఆమోదించిందని చెప్పారు. అధ్యాపకులు అనుభవం కలిగిన వ్యక్తులైన నేపథ్యంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ కమిటీ సమావేశంలో కమిటీ నోడల్ అధికారి, శ్రీకాళహస్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత, పుత్తూరు, సత్యవేడు, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాళ్లు శ్రీనివాసులురెడ్డి, సురేష్‌బాబు, మధుసూదన్ వర్మ, శంకరశర్మ, అరుణ్‌కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా

- రాజకీయ పార్టీల నేతలతో కలెక్టర్ సమావేశం


మాట్లాడుతున్న కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆయన రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఇప్పటివరకు 99.15 శాతం పూర్తి చేశామని, ఈ నెల 25వ తేదీ నాటికి వంద శాతం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో ఓటర్లకు సంబంధించి 17,32,581 మందికి గాను 17,17,923 ఓటర్ల సర్వే పూర్తి చేసినట్లు చెప్పారు. క్లైమ్‌లు మొత్తం 1,58,264 అందాయని తెలిపారు. తొలగింపుల విషయంలో నోటీసులు ఇచ్చి నిర్ధారణ అనంతరం రికార్డు ఫైల్ చేసి, తొలగింపులు చేపట్టనున్నారని పేర్కొన్నారు. తొలగింపులకు సంబంధించి పరిశీలన బాధ్యత ఈఆర్‌ఓలు, ఏఈఆర్వోలు చూడాల్సి ఉందని చెప్పారు. రాజకీయ పార్టీల నేతలు ఇచ్చే ఫిర్యాదులను తప్పకుండా పరిగణలోకి తీసుకుని విచారణ చేస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియ సెప్టెంబర్ 28వ తేదీ వరకు ఉంటుందని, 2 కిలోమీటర్ల పరిధి, 1400 మంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సమీక్షలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కాంగ్రెస్ నేత రవి, వైఎస్సార్ సీపీ నేత చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ సుధారెడ్డి, సీపీఎం నాగరాజు, నగరపాలక కమిషనర్ హరిత, డీఆర్వో కోదండరామిరెడ్డి, ఈఆర్వోలు కిరణ్‌కుమార్, రామారావు, చంద్రముని, కనక నరసారెడ్డి, ఏఈఆర్వోలు శిరీషా, వెంకటరమణ, జరీనాబేగం, ఎన్నికల తహసీల్దార్ సురేష్, డీటీలు విజయభాస్కర్, కిరణ్మయి, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

గోవును జాతీయప్రాణిగా గుర్తించాలి

- భవిష్యత్తు తరాల కోసం గోసంతతిని కాపాడుకుందాం
- సినీ నటుడు సుమన్ పిలుపు


గోమాత మహా పాదయాత్రలో సాగుతున్న సినీ నటుడు సుమన్

తిరుపతి కల్చరల్: సకల దేవతల స్వరూపిణిగా పూజించే గోవును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ ప్రాణిగా గుర్తించాలని సినీ నటుడు సుమన్ విజ్ఞప్తి చేశారు. గోవును పరిరక్షిద్దాం, భూమిని కాపాడుదాం అనే అఖిల భారత గోసేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి తిరుమల వరకు, అక్కడి నుంచి అరుణాచలం వరకు గో మహా పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర బుధవారం సాయంత్రం కపిలతీర్థం వద్దకు చేరుకుంది. ఈ గో మహా పాదయాత్రకు సినీ నటుడు సుమన్, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు ముర్రంశెట్టి రాములు స్వాగతం పలికి గోపూజ చేసి, అలిపిరి వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ గోవు సకల దేవతా మూర్తుల స్వరూపిణే కాక యావత్ మానవాళికి ఆరోగ్య ప్రదాయనిగా నిలిచిన ప్రాణి గోవు అని తెలిపారు. గో మూత్రం, గోమయం, పంచగవ్యాలతో తయారైన ఉత్పత్తులు ఆరోగ్యానికి మార్గదర్శినిగా నిలుస్తున్నాయన్నారు. తల్లి పాల తర్వాత బిడ్డలకు గోవు పాలే ప్రధానమైనవని, అలాంటి గోవును పరిరక్షించి భవిషత్తు తరాలకు అందించాలని ఆవసరం ఉందన్నారు. గో హత్యలను నిరోధించాలని, గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత గోసేవ ఫౌండేషన్ నిర్వాహకుడు బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గో మాత రథంతో పాటు గౌరీ, చిట్టి, సీత, రాధ, కపిలేశ్వర్ గోమాతలు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మేఘం మెరిసె.. తిరునగరి మురిసె

- తిరుపతిలో మోస్తరు వర్షం



తిరుపతి నగరంలో బుధవారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు ఉరుములు మెరుపులతో కూడి వర్షం పడడంతో నగరం తడిసి ముద్ద అయ్యింది. దీంతో వర్షపు నీరు రోడ్లపై ఏరులై పారింది. కాలువలు పొంగి ప్రవహించాయి. కొన్ని రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన ప్రజలు వర్షం పడడంతో వాతావరణం చల్లబడి ఊపిరి పీల్చుకున్నారు.

– తిరుపతి తుడా

ముక్కంటికి ట్రాక్టర్ బహూకరణ


ట్రాక్టర్ తాళం అందజేస్తున్న ఎంఎస్ రాజు

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయానికి బుధవారం ప్రముఖ సినీ నిర్మాత ఎంఎస్ రాజు ట్రాక్టర్‌ను బహూకరించారు. ఆలయపాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ సాగర్‌బాబు స్వీకరించి, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. స్వామిఅమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. మొదట ఎంఎస్ రాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక రాహుకేతు పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ వేదపండితులు వారిని ఆశీర్వదించారు. స్వామి,అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.


తిరుపతి బులియన్

బంగారం :

24 క్యారెట్లు 10 గ్రాములు	రూ.60,340
22 క్యారెట్లు ఒక గ్రాము	రూ.5,419

వెండి:

హోల్‌సేల్ ధర (కిలో)	రూ.74,900
రిటైల్ వెండి గ్రాము	రూ.76.90

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

చిల్లకూరు: మండలంలోని వల్లిపేడు గ్రామానికి చెందిన ఓ బాలిక కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఓ గిరిజన కుటుంబం చర్చికి వెళ్లి వచ్చే సరికే ఇంట్లో ఉన్న బాలిక కనిపించకుండా పోయిందని, దీంతో గ్రామంలోని బంధువుల ఇళ్లలోనూ, చుట్టు పక్కల గ్రామాల్లో విచారించినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అయితే గ్రామంలో నివసించే గడ్డం చెంచయ్య అనే యువకుడిపై తమకు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చేపల వేటకు వెళ్లి గిరిజనుడి మృతి


సిద్దయ్య (ఫైల్)

కోట: చేపల వేటకు వెళ్లి గిరిజనుడు మృతి చెందిన సంఘటన బుధవారం కోట మండలం నెల్లూరుపల్లెలో చోటుచేసుకుంది. ఎస్ఐ పుల్లారావు కథనం మేరకు.. నెల్లూరుపల్లెకు చెందిన గిరిజన కూలీ గడ్డం సిద్దయ్య(42)మంగళవారం మధ్యాహ్నం పెన్నుక్కచెరువులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు చెరువులో గాలింపు చేపట్టారు. ఉదయం చెరువులో మృతదేహాన్ని గుర్తించి, పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసుల సాయంతో బురదలో ఇరుక్కుని ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. చేపలు పట్టేందుకు వెళ్లి బురదలో ఇరుక్కుని మృతి చెంది ఉంటాడని ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

భూ కబ్జా యత్నం కేసులో ఇద్దరి అరెస్టు

చిత్తూరు అర్బన్: చిత్తూరు తేనబండ రెవెన్యూ భూముల వద్ద ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన కేసులో ఇద్దరిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల ఇక్కడున్న రూ.కోట్ల విలువజేసే భూమిని కాజేసేందుకు కొందరు జేసీబీల ద్వారా కొండలను తవ్వుతుంటే రెవెన్యూ అధికారులు అక్కడికి వెళ్లారు. అధికారుల విధులను అడ్డుకోవడం, దుర్భాషలాడడంతో చిత్తూరు తాహసీల్దార్ మురళీమోహన్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న అల్తాఫ్, కార్తీక్‌ను అరెస్టు చేసినట్లు టూటౌన్ సీఐ మద్దయ్య ఆచారి తెలిపారు. అనంతరం నిందితులకు నోటీసులు జారీ చేసి, విడుదల చేశారు. కాగా కొండలు చదును చేసేందుకు ఉపయోగించిన జేసీబీను సీజ్ చేసి సీఐ తెలిపారు.

కేంద్ర విద్యాసంస్థల్లో మౌలిక వసతులు

తిరుపతి అర్బన్: కేంద్ర విద్యా సంస్థల్లో మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి బుధవారం అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లకు వర్చువల్ పద్ధతిలో సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తిరుపతి ఐఐటీకి కేటాయించిన భూమికి పరిహారం చెల్లించామని చెప్పారు. అయితే పరిహారం పెంచాలంటూ ఓ వ్యక్తి కోర్టులో వేసిన కేసు పెండింగ్‌లో ఉందని తెలిపారు. మరో వైపు ఐజర్ సంస్థ కోరిన మేరకు 200.55 ఎకరాల కేటాయింపు పూర్తి చేశామని, మరో 28 ఎకరాలు అవసరమని కోరుతున్నారని, మరోసారి భూసర్వే చేపట్టి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

రెగ్యులర్ డిగ్రీ అడ్మిషన్లు జరుగుచున్నవి.బి.సి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పిల్లలకు ఫ్రీ హాస్టల్,ఫ్రీ ఎడ్యుకేషన్ కలదు.కోర్సులు:B.Sc.CS,BCA, B.Com, Com only for Girls, VRJC మహిళా డిగ్రీ కళాశాల, వెంకటగిరి, 9347117549.

DIRECT FINAL YEAR

Last Chance: 10th, Inter, Direct Degree (Disc). BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

ONE SITTING

Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL

B.Sc Nursing, BPT & Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

FLATS FOR SALE

తాజ్ హోటల్ తనపల్లి జంక్షన్ కు అతి సమీపంలో 42 లక్షలకే 2 BHK ఫ్లాట్స్ అమ్మకానకు కలవు. చంద్రగిరి బైపాస్ రోడ్డు, గణేష్ నగర్, తిరుపతి,9515123469, 7013564652.

తిరుపతి M.R.పల్లి సబ్-రిజిస్ట్రేషన్ ఆఫీస్ దాటగానే HP Petrol Bunk & Gas గోడౌన్, Opp.సుబ్బయ్య కాలనీలో నూతన తుడా అప్రూవల్ లగ్జరీ అపార్ట్మెంట్‌లో 2 BHK 1136 Sqft తో వెంటనే గృహప్రవేశం చేయు Flats అమ్మబడును. 8008679426, 9505502346.

PLOTS FOR SALE

నాయుడుపేట నుండి 4 కి.మీ దూరంలో 120 ఎకరాల హై వెంచర్‌లో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన తుడా అప్రూవల్ ప్లాట్లు కలవు. 1 Sqft 375 రూ. మాత్రమే. 99660 66111.

గూడూరు NH-16 హైవే ఫేసింగ్ దగ్గరలో 18 అంకణాల ప్లాట్లు కేవలం 5,90,000/- మాత్రమే. అన్ని వసతులతో ఇల్లు కట్టుకొనుటకు అనువైన వెంచర్స్, ఫోన్. 8523059539.

TOLET

Commercial space for Banks, Offices, Shops & Showrooms(East facing)available at 80ft road in NewBalajiColony.1st&2ndfloors@ 1200 sqft each &3rd floor @600sqft. 80966 83833.

Services

బంగారం కొనబడును

బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థ లలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్, సంప్ర॥ 99481 66555

MEDICAL & HEALTH

AP State Govt., Medical Reimbursement facility available at Vijaya Institute of Trauma and Orthopaedics, Vadapalani, Chennai 95661 91841

Wanted

Roopam Spects World, ఆప్టికల్ షోరూం, తిరుపతి నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.అ: Inter to MBA, జీ:8,000-10,000, 9440775985.

Wanted Drivers-15, ATM Operators-10, Recon-2, Security Guards-20, Qul: 10th/12th/Degree, for WBS Pvt Ltd to work at Kadapa, Kurnool, Nellore, Tirupati. 8655952236, 9966092851.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి తిరుపతిలో ఇంటినుండే వ్యాపారం చేయుటకు అనుభవం కల్గిన వారు కావలెను. మరియు అధిక ఆదాయం పొందగలరు. 9502774175, 7416211984.

Wanted Sales Executives for Revolt Electric Bike Showroom in Tirupati. Contact : 9441229886.

తిరుపతిలోని హోటల్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. ఆసక్తికల వారు క్రింది నంబర్‌కు సంప్రదించండి సెల్: 6302022732.

Wanted Bank Field Verification Executives. Locations : Tirupati Town, Naidupet Town, Satyavedu Town. Contact : 72688 03402, 77939 10928.

మీరు ఉన్న చోటు నుండి డిజిటల్‌గా వర్క్ చేస్తూ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో నెలకు మంచి ఆదాయం సంపాదించవచ్చు.పార్ట్/ఫుల్ టైం.100% ఎటువంటి ఫీజులు ఉండవు. ఫోన్: 83093 37660

Wanted Male Adminstrative Officers Qualification Any Degree Must be Married. Salary upto: 22000/- Place of work Master Minds College, Tirupathi. Contact: 8978180843, 9248733375

వృద్ధులు, రోగులను చూసుకోవడానికి VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7993583999

షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్ లో పని చేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, వార్డ్‌బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 9391038931, 9246585901

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. ఫోన్: 9848571888.

రెయిన్‌బో కంపెనీలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు కావలెను. 10th, Inter, పాస్/ఫెయిల్. కమీషన్ ఇవ్వబడును. 2 వీలర్ కంపల్సరీ. ఫోన్ : 9398981980

నాలుగులైన్ల ప్రకటనకు రూ. 375/- అదనపు లైనుకు రూ.: 90/-

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CONTACT : 9440166091, 9951602970

